క్లుప్తంగా

అనంత పద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు


పూజలందుకున్న స్వామివారు

జలుమూరు: ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీముఖలింగం ఆలయ క్షేత్రపాలకుడు శ్రీమహావిష్ణువు. వీటి పరిధిలో ఉన్న అనంత పద్మనాభ కొండ పైన వెలిసిన పద్మనాభస్వామికి భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, ఏక వార అభిషేకాలు, అర్చనలు చేశారు. కనుమ రోజైన సోమవారం ఈ కొండపై కృష్ణార్జునులకు ఉత్సవాలు నిర్వహించి జాతర చేస్తారు. దీంతో కొండపై స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేస్తున్నారు.

16న మహాకాళి ఆలయ వార్షికోత్సవం


ఉజ్జయిని మహాకాళి ఆలయం

సారవకోట: మండల కేంద్రంలోని ఉజ్జయిని మహాకాళి ఆలయ 21వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు అర్చకులు వల్లభరాయుడు తెలిపారు. ఆలయం ప్రతిష్ఠంచినప్పటి నుంచి ఏటా కనుమ పండుగ రోజున వార్షికోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు జరిపిస్తామని చెప్పారు. దీన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

వైభవంగా గోదారంగ నాథుని కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సరుబుజ్జిలి: ధనుర్మాసం పరిసమాప్తం కావడంతో శనివారం వైష్ణవ ఆలయాల్లో గోదారంగనాథుని కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. పురుషోత్తపురం వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సనపల యతిరాజు ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు నానుపాత్రుని రామమూర్తి, గుర్నాథరావు పాల్గొన్నారు.

17న హలహలేశ్వరి యాత్ర


యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

నరసన్నపేట: మండల పరిధిలోని గొట్టిపల్లి-అంపలాం మధ్యలో హలహలేశ్వరి యాత్రను ఈ నెల 17వ తేదీన ముక్కనుమ రోజున నిర్వహించనున్నట్టు కమిటీ ప్రతినిధులు శిమ్మ లక్ష్మణరావు, అవ్వ రవీంద్రనాథ్, అల్లు అశిరినాయుడు కోరారు. యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. ఈ యాత్రకు పూర్వం నుంచి ఎంతో ప్రాచుర్యం ఉందన్నారు. యాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పురుషోత్తపురంలో క్రికెట్ పోటీలు


నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

సరుబుజ్జిలి: పురుషోత్తపురం గ్రామంలో పైడి ఆటోమోటివ్ అధినేత పైడి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు శనివారం నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన మహేష్, దుంపల శ్రీను జట్లకు నగదు బహుమతి అందించారు.

చిన్నకురుంపేటలో సంక్రాంతి సంబరాలు


ముగ్గుల పోటీలో చిన్నకురుంపేట మహిళలు

బూర్జ: బూర్జ పంచాయతీ పరిధి చిన్నకురుంపేట గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు మూడు రోజులు జరగనున్నాయి. ఇందులో భాగంగా శనివారం మహిళకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అలాగే నీలాదేవి పురం గ్రామంలో కూడా మూడు రోజులు సంబరాలు నిర్వహిస్తున్నారు.

భోగి వేళ.. పులకించిన పల్లె


బూర్జ: దొంకలపర్త గ్రామంలో భోగి మంట


పొందూరులో భోగి మంట వెచ్చదనాన్ని ఆస్వాదిస్తున్న జనం

పల్లె పులకించింది. సంక్రాంతి పండుగలో ప్రధాన ఘట్టమైన భోగి పర్వదినాన్ని ప్రజలు శనివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నా..పెద్దా తారతమ్యం లేకుండా తెల్లవారుజాము నుంచే పోటాపోటీగా భోగి మంటలు వేసి సందడి చేశారు. పిల్లలు సంప్రదాయబద్ధంగా పిడకలను మంటల్లో వేసి మురిసిపోయారు. పలు గ్రామాల్లో ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల పాటలతో పల్లెలు..పట్టణాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.


జలుమూరులో హరిదాసు సందడి


నరసన్నపేట: మారుతీనగర్-4లో భోగి మంట కాగుతూ..


జలుమూరు: శ్రీముఖలింగంలో భోగి మంట కాగుతున్న స్థానికులు


సారవకోట: భోగి మంటకు నమస్కరిస్తున్న చిన్నారులు


సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో భోగి వేడుకల్లో యువత


కొత్తూరులో భోగి మంటలో పిడకులు వేస్తున్న చిన్నారులు


కొత్తూరు: మెట్టూరు బిట్-3 పునరావాస కాలనీలో ముగ్గుల పోటీల్లో మహిళలు


కొత్తూరు: కర్లెమ్మలో భోగి మంటను వెలిగిస్తున్న దృశ్యం


పాతపట్నం శాంతినగర్‌లో భోగి మంట కాగుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, మహిళలు


హిరమండలంలో భోగి మంట వేస్తున్న యువకులు


నరసన్నపేట: ఇందిరానగర్‌లో భోగి మంట వద్ద సంప్రదాయ దుస్తులతో మహిళలు


ఆమదాలవలస: మోనింగివారి వీధిలోని భవిత పాఠశాల ఆవరణలో భోగి సందడి

అన్నంపేటలో రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న అభ్యుదయ సేవా సంఘం సభ్యులు

బూర్జ: అన్నంపేట గ్రామంలో అభ్యుదయ సేవా సంఘం (లవ్లీ యూత్) ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొని రక్తాన్ని సేకరించారు. గ్రామానికి చెందిన 15 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. పండుగంటే సందడే కాకుండా జీవితాంతం పండుగలా ఉండాలన్న ధ్యేయంతో రక్తదానం చేసేందుకు నిర్ణయించామన్నారు. శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిని కలిసి విషయం తెలియజేయగా.. సిబ్బంది వచ్చి శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఎం.ఆదినారాయణ, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్డి శాంతి సంక్రాంతి శుభాకాంక్షలు

ఎల్.ఎన్.పేట: రైతుల పంట ఇంటికి చేరేవేళ ఎంతో సందడిగా నిర్వహించుకునే సంక్రాంతి పండగను ఈ ఏడాది మరింత వేడుకగా నిర్వహించుకోవాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో నియోజకవర్గ ప్రజలు, ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

కిక్కిరిసిన మహారాజా మార్కెట్



పొందూరు: స్థానిక మహారాజా మార్కెట్ భోగి సందర్భంగా శనివారం జనాలతో కిక్కిరిసి పోయింది. కూలీలు, రైతులు, ఉద్యోగులు, కార్మికులు కొత్త దుస్తులు, నిత్యావసర వస్తువులు కొనేందుకు భారీగా మార్కెట్‌కు తరలి వచ్చారు.

గరిమెళ్ల కొత్తవలసలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస రూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం ఆనందాయకమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. గరిమెళ్లకొత్తవలస గ్రామంలో అల్లు దేవాన్ష్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపోటములను పక్కనపెట్టి క్రీడాస్ఫూర్తితో ఆడాలన్నారు. గ్రామీణస్థాయిలో ఇటువంటి పోటీలు నిర్వహించడం వలన యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. పోటీల నిర్వాహకులు బగ్గు కుమారస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేపాన కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సోమరాజు తేజేశ్వరరావు, సీపాన కృష్ణ, బొడ్డేపల్లి నాగరాజు, గొంటి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చించివేతపై ఫిర్యాదు

కొత్తూరు: ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మాతల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చింపేశారని సర్పంచ్ కలమట సుప్రియ శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై మురపాక గోవింద తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, ఆయన కుమారుడు సాగర్‌లకు చెందిన అనుచరులైన ఆర్.సూర్యం, ఎన్.హరిలతో శుక్రవారం వేకువజామున మూడు గంటల సమయంలో చింపించేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్టు చెప్పారు. ఫ్లెక్సీని చింపేస్తున్న సమయంలో పప్పల తిరుపతిరావు అనేవ్యక్తి చూసి కేకలు వేయడంతో వారు పారిపోయినట్లు ఫిర్యాదులో తెలిపారన్నారు.


చిరిగిపోయిన ఫ్లెక్సీ

అల్లాడలో గోదాదేవి కల్యాణం


స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

జలుమూరు: అల్లాడలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో భోగిని పురస్కరించుకొని శనివారం గోదాదేవి కల్యాణాన్ని అర్చకుడు బుచ్చిబాబు ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజతో ప్రారంభించి స్వామివారికి విశేష పూజ, తులసిలతో అర్చనలు, అనంతరం గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామికి కల్యాణం చేశారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎం.శ్యామలరావు, ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

- స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: యువత క్రీడా పోటీల్లో పాల్గొనడం వలన మెరుగైన ఆరోగ్యంతో పాటు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తమ్మినేని ఇందుమతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు శనివారం బహుమతు ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది సంక్రాంతికి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ద్వారా ముందగానే పట్టణానికి పండుగ వాతావరణాన్ని తీసుకువస్తున్న యువత అభినందనీయులన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన ఎన్‌టీఎస్ టీమ్‌కు ప్రథమ, పాడేరు ఆదివాసీ టీమ్‌కు ద్వితీయ, కృష్ణాపురం జట్టుకు తృతీయ బహుమతులను అందజేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, డాక్టర్ దానేటి శ్రీధర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రమేష్‌కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ ఎ.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.


బహుమతులు ప్రదానం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం